మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 155
పేజీలు : 3

మంగళవారం 30 డిసెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## అసెంబ్లీలో కేసీఆర్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్:**

తెలంగాణ అసెంబ్లీశీతాకాల సమావేశాల్లో ఆసక్తికర సంఘటన జరిగింది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఇవాళ సభకు హాజరయ్యారు. అయితే చైర్‌లో కూర్చుకున్న కేసీఆర్‌ను.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చి కలిశారు. నమస్కారం చేస్తూ తన దగ్గరకు వస్తున్న సీఎం రేవంత్‌ను చూసి కేసీఆర్ లేచి నిలబడ్డారు. ఆ తర్వాత ఇద్దరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. ఇవాళ ఉదయం 10.30 నిమిషాలకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. కేసీఆర్ ఆరోగ్యం, యోగక్షేమాల గురించి సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. కేసీఆర్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరూ విష్ చేశారు.

# ఆకాశంలో మందుల ధరలు

## 600-1100 శాతం లాభాలు | స్థాయీ సంఘం సమీక్ష,నివేదిక

**టి మీడియా, డిసెంబర్ 29,ఢిల్లీ బ్యూరో :**

మనం ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు మందులు వాడుతుంటాం. తలనొప్పి, పంటి నొప్పి, జ్వరం ఇలా ప్రతి దానికి మందులపైనే అధికంగా ఖర్చు పెడుతుంటాం. ఇక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక జబ్బులకైతే సంపాదనలో నెలనెలా కొంత శాతం పక్కన పెట్టేస్తుంటాం. అదే క్యాన్సర్లు, గుండె జబ్బుల్లాంటి చికిత్సల ఔషధాల కోసమైతే ఆస్తులు సైతం అమ్ముకోవాల్సిన పరిస్థితి. మరోవైపు రిటైలర్లు మాత్రం మందుల అమ్మకాలతో విపరీతమైన లాభాలు ఆర్జిస్తున్నారు. దేశంలో చిన్న చిన్న మాత్రల నుంచి ఖరీదైన ఔషధాల వరకు ధరలపై ఎవరికీ నియంత్రణ లేకుండా పోతోందని 'పార్లమెంటరీ స్థాయీ సంఘం' ఆందోళన వ్యక్తం చేసింది. 'ఫార్మాస్యూటికల్స్ రంగంలో ధరల పెరుగుదల – సామాన్యులపై తీవ్ర ప్రభావం' అనే అంశంపై స్థాయీ సంఘం తాజాగా సమీక్ష చేసింది.





**సామాన్యులకు అల్లంత దూరాన**

సామాన్యులు కొనడానికి వీలులేకుండా ఉన్న ఈ ధరలతో వ్యాపారులు ఏకంగా 600 శాతం నుంచి 1,100 శాతం వరకు లాభాలు చూస్తున్నారని పేర్కొంది. ఔషధాలు ఒకే ఫార్ములాతో ఉన్నప్పటికీ, కంపెనీలను బట్టి గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ)లో భారీ వ్యత్యాసం ఉంటున్నట్లు స్థాయీ సంఘం గుర్తించింది. ధరలను నియంత్రించాల్సిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీఏ) ధరల తేడాకు కారణాలేంటి, వీటిని ఎలా నియంత్రించాలో కూడా చెప్పలేకపోతోందని వాపోయింది. ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేసే ఔషధాల్లో షెడ్యూల్డ్, నాన్‌షెడ్యూల్డ్ అనే రకాలుంటాయి. వైద్యులు మాత్రమే రాసేవి షెడ్యూల్డ్. దుకాణాల్లో నేరుగా కొనుగోలు చేసేవి నాన్‌షెడ్యూల్డ్. అంటే జలుబు, దగ్గు, నొప్పి లాంటివి మనం వైద్యుడి సాయం లేకుండా నేరుగా మెడికల్? షాప్?లో కొనేవి. రిటైలర్లు ఎడాపెడా విక్రయించే నాన్‌షెడ్యూల్‌పై అసలు నియంత్రణ లేదని ఈ నివేదిక స్పష్టం చేసింది.

**ప్రతి ఏడాదీ ఆడిటింగ్ చేయాలి**

యాంటీ ఎలర్జీ, ఎసిడిటీ, సాధారణ దగ్గు, అధిక రక్తపోటు, మధుమేహం లాంటి వాటి కోసం వినియోగించే మందులను భారీ మార్జిన్లతో విక్రయిస్తున్నట్లు తెలిపింది. ఆకాశాన్నంటుతున్న ఈ ధరలకు అడ్డుకట్ట వేయాలంటే, వ్యాపార సంస్థల క్రయవిక్రయాలను ప్రతి ఏడాదీ పకడ్బందీగా ఆడిట్ చేయాలని సూచించింది. నిర్వహణ వ్యయాలు, రవాణా ఖర్చుల కారణంగానే ధరలు పెంచాల్సి వస్తుందని రిటైలర్లు తమ వాదన వినిపించినా, స్థాయీ సంఘం దానిపై సంతృప్తి చెందలేదు.

**ఏడాదికి 10 శాతం కంటే పెంచకూడదు**

నివేదిక ప్రకారం, సిట్రిజిన్ 10 ఎంజీపై 1,038 శాతం, సిట్రిజిన్ హైడ్రోక్లోరైడ్ 10 ఎంజీపై 953 శాతం అధిక మార్జిన్ వసూలు చేస్తున్నారు. ఎసోమిప్రజోల్ 40 ఎంజీపై 1,119 శాతం, పాంటాప్రజోల్ 40 ఎంజీపై 920 శాతం, పారాసిటమల్ లాంటి కొన్ని ఔషధాలను 240 శాతం అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తేల్చారు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఫార్ములాలు ఒకటే అయినా, కంపెనీల బ్రాండ్ మారినప్పుడు ఈ ధరల్లోనూ భారీ వ్యత్యాసం ఉండటం గమనార్హం. షెడ్యూల్డ్‌లో లేని ఔషధాల్లో బ్రాండెడ్ గానీ, జనరిక్ గానీ ఏడాదికి 10 శాతం కంటే ఎక్కువగా ఎంఆర్‌పీ పెంచకూడదనే పరిమితి ఉంది. అయితే ఈ మందుల ప్రారంభ ధర నిర?యించే అధికారం ఎవరికీ లేకపోవడమే అసలు సమస్య అని, ఈ లోపాన్ని సరిచేయాలని సిఫార్సుల్లో పేర్కొన్నారు.

**జనరిక్‌తో రూ.38 వేల కోట్లు ఆదా**

ఔషధాల ధరలపై నియంత్రణ కలిగిన ఎన్‌పీపీఏ సమర్థంగా పని చేసి సామాన్యులపై పడుతున్న భారాన్ని తగ్గించాలని నివేదిక స్పష్టం చేసింది. ప్రత్యామ్నాయంగా జనరిక్ ఔషధాల వాడకాన్ని సూచించింది. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన కింద తక్కువ ధరకు మందులను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించింది. దీనికింద దేశవ్యాప్తంగా 16 వేలకు పైగా జన ఔషధి కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పథకం కింద 2,100 రకాల ఔషధాలు, 310 వరకు శస్త్రచికిత్స పరికరాలు అందిస్తున్నట్టు వెల్లడించారు. పదేళ్లలో జన ఔషధి ద్వారా ప్రజలు రూ.38 వేల కోట్లు ఆదా చేసినట్లు నివేదిక తెలిపింది.



## బీజేపీ విద్వేషం వల్లే విద్యార్థి బలి

- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**టి మీడియా, డిసెంబర్ 29, ఢిల్లీ బ్యూరో :**

దేహ్రాదూన్?లో త్రిపుర విద్యార్థి ఏంజెల్ చక్మా హత్యపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ జాతి వివక్షతో కూడిన విద్వేషపూరిత నేరమేనని ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం సమాజంలో విద్వేషాన్ని సాధారణీకరిస్తోందని, అందుకే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన కళ్ల ముందే తోటి భారతీయులపై దాడులు జరుగుతుంటే, మనం ఏమీ పట్టనట్లుగా "డెడ్ సొసైటీ"లా చూస్తూ ఉండిపోకూడదని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు రాహుల్ గాంధీ ఈ ఘటనపై ఒక ప్రకటన విడుదల చేశారు.

**అసలేం జరిగిందంటే**

పోలీసులు తెలిపిన వివరాల మేరకు, ఉత్తరాఖండ్‌లోని దేహ్రాదూన్‌లో డిసెంబర్ 9న ఈ దారుణం జరిగింది. త్రిపుర రాష్ట్రానికి చెందిన ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్ చక్మా దేహ్రాదూన్‌లో ఉంటూ చదువుకుంటున్నారు. వారు ప్రేమ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందా చౌకి సమీపంలో నివసిస్తున్నారు. డిసెంబర్ 9వ తేదీ సాయంత్రం వారు పని నిమిత్తం సెలక్వి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కొంతమంది స్థానిక యువకులతో వారికి వాగ్వాదం జరిగింది. ఆ గొడవలో దుండగులు రెచ్చిపోయారు. కత్తులు, రాళ్లతో వారిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఏంజెల్ చక్మా, మైఖేల్ చక్మా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఏంజెల్ చక్మా రెండు రోజుల క్రితం మరణించారు.

**రాహుల్ గాంధీ ఫైర్**

ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ తీరును ఎండగట్టారు. "ఏంజెల్ చక్మా, అతని సోదరుడు మైఖేల్‌పై జరిగిన దాడి విద్వేష నేరం. విద్వేషం అనేది రాత్రికి రాత్రే పుట్టుకురాదు. గత కొన్నేళ్లుగా విషపూరితమైన కంటెంట్ ద్వారా, బాధ్యతారహితమైన కథనాల ద్వారా యువత మెదళ్లలో విషం నింపుతున్నారు. అధికారంలో ఉన్న బీజేపీ నాయకత్వం ఈ విద్వేషాన్ని సాధారణీకరించేసింది. అందుకే అమాయకులు బలవుతున్నారు" అని రాహుల్ ధ్వజమెత్తారు.

**గౌరవం, ఐక్యతే మన పునాది** భారతదేశం విలువల గురించి రాహుల్ గుర్తు చేశారు. "భారతదేశం గౌరవం, ఐక్యత అనే పునాదులపై నిర్మితమైంది. భయం, దూషణలపై కాదు. ఇది ప్రేమ, వైవిధ్యం కలిగిన దేశం. మన తోటి భారతీయులపై దాడులు


మిగతా 3లో..

# ఈ ఏడాది క్రైమ్ రేట్ తగ్గింది

## సైబర్ నేరాలు పెరిగాయి

- డీజీపీ హరీష్‌కుమార్

**టి మీడియా, డిసెంబర్ 29, అమరావతి :**



రాష్ట్రంలో ఈ ఏడాది నేరాలు తగ్గుముఖం పట్టినట్లు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. 2025లో పోలీసుల పనితీరుపై నివేదికను డీజీపీ ప్రవేశపెట్టారు. ఏపీలో ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినప్పటికీ అనుకున్న లక్ష్యాలకు చేరలేదన్నారు. గ్రామస్థాయిలో పోలీసులు చేపట్టిన చర్యలతో మహిళలపై హింస, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు తగ్గాయని వివరించారు. సైబర్ క్రైమ్స్ బాగా పెరిగాయని వెల్లడించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ , గంజాయిని ఇతర రాష్ట్రాల నుంచి రవాణా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు.

**ఆ డబ్బు రికవరీ అసాధ్యం**

హిడ్మా ఎన్ కౌంటర్?ను పోలీస్?శాఖ విజయంగా, మావోల పరాజయంగా చూడలేమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఏపీ పోలీసులకు ప్రధాన సవాలు అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్, గంజాయి వేరే రాష్ట్రాల నుంచి రవాణా తగ్గించటంపై ఫోకస్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన ప్రజలకు ఉండాలని తెలిపారు. సైబర్ నేరాల్లో డబ్బు కోల్పోతే డబ్బు రికవరీ అసాధ్యంగా మారుతోందని వివరించారు.

**పోలీసింగ్ విధనంపై వర్క్‌షాప్**

గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్రంలో క్రైం రేటు బాగా తగ్గిందని డీజీపీ వెల్లడించారు. మహిళలకు రక్షణ, మత్తు పదార్థాల రవాణా, సెల్?ఫోన్ల రికవరీ వంటి అనేక వాటిలో మంచి పురోగతి సాధించామన్నారు. నిరంతరం సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ నేరాలను మరింత తగ్గించేలా నూతన ఏడాదిలో పోలీసులు పని చేస్తారని స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లల్లో పోలీసింగ్ ఎలా ఉంటుదనే దానిపై వర్క్?షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసు విధుల్లో వచ్చిన మార్పులు, సాంకేతిక పరిజ్ఞానం, ఎలా అందిపుచ్చుకోవాలో వివరిస్తామన్నారు.సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్?షాపు ఉంటుందని డీజీపీ వివరించారు. ఇటీవల కీలక కేసులను కూడా ప్రస్తావిస్తూ ఎలా చేధించారో వివరిస్తామని తెలిపారు. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా ఈ వర్కుషాపు ద్వారా అందరికీ తెలియచేస్తామన్నారు. చట్టానికి అందరూ సమానమేనని వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు.గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది. మహిళలకు రక్షణ, మత్తుపదార్థాల రవాణా, సెల్‌ఫోన్ల రికవరీలో పురోగతి ఉంది. సాంకేతికత ద్వారా నేరాలను మరింత తగ్గించేలా పోలీసుల చర్యలు ఉంటాయి. పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉంటుందనే దానిపై 2రోజుల వర్క్‌షాపు ఉంటుంది. పోలీసు విధుల్లో మార్పులు, సాంకేతికత అందిపుచ్చుకోవడంపై వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. కీలక కేసులు కూడా ప్రస్తావిస్తూ ఎలా ఛేదించారో వివరిస్తాం. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే, వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు. సురక్షితమని కొందరు మావోయిస్టులు ఏపీలోకి వచ్చారు. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. సైబర్ నేరాలకు సంబంధించి చైనాలో పెద్ద ముఠాలున్నాయి. మోసం జరిగిన వెంటనే చైనాకు నగదు వెళ్లిపోతోంది. ఇలాంటి కేసుల్లో నగదు వాపస్ అనేది కష్టమైన పని. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. మహిళలకు రక్షణ, గంజాయి రవాణా, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం." – హరీష్ కుమార్ గుప్తా, రాష్ట్ర డీజీపీ

**వారిపై పీడీ యాక్ట్‌లు** పేకాట క్లబ్బుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. పీడీ యాక్ట్?లు నమోదు చేసే వరకు వెళ్తామన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉండచ్చు, కానీ ఇల్లీగల్?గా పేకాట ఆడాలని ఉండదన్నారు. డ్రగ్స్ అమ్మకాలకు సంబంధించి బెంగుళూరు ఇతర రాష్ట్రాల్లో ఉన్న లింకులను బ్రేక్ చేసేందుకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి సరఫరా అమ్మకాలపై 12 రాష్ట్రాలు, 343 మంది పాత్ర ఉందని వారిపై నిరంతర నిఘా పెట్టి అమ్మకాలు అరికట్టే దశగా చర్యలు చేపట్టామన్నారు.



# రహదారి పనులు రయ్ రయ్

మిగతా 3లో..

# ఉన్నావ్ అత్యాచార కేసు

- హైకోర్టు ఉత్తర్వులపై స్టే

**టి మీడియా, డిసెంబర్ 29, ఢిల్లీ బ్యూరో :**





2017 ఉన్నావ్ అత్యాచార కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ కేసులో దోషిగా తేలిన మాజీ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్‌కు విధించిన జీవిత ఖైదు శిక్షను నిలిపివేస్తూ దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. సీబీఐ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. సెంగర్‌ను కస్టడీలోనే ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉన్నావ్ అత్యాచార కేసులో తనను దోషిగా నిర్ధరించిన 2019 ట్రయల్ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సెంగర్ ఇంతకుముందు దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీల్ పెండింగులో ఉండటంతో దీనిపై తీర్పు వెలువడేంత వరకూ సెంగర్ శిక్షను సస్పెండ్ చేస్తున్నట్లు జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్, జస్టిస్ హరీష్ వైద్యనాథన్ శంకర్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్ కోసం 15 లక్షల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలంది. నిందితుడు బాధితురాలి ఇంటి పరిధిలోకి వెళ్లకూడదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరింపులకు పాల్పడవద్దని ఆదేశించింది. దీనిపై సీబీఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా, విచారణ తర్వాత దిల్లీ హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. కౌంటర్ దాఖలుకు సెంగర్‌కు గడువు ఇచ్చింది.మరోవైపు, అత్యాచార కేసులో బాధితురాలికి న్యాయం జరగాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుప్రీంకోర్టు ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా నాయకత్వం వహించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా హక్కుల కార్యకర్త యోగిత భయానా మీడియాతో మాట్లాడుతూ బాధితురాలికి సుప్రీంకోర్టుపై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. "బాధితురాలి ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగానే

3లో..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్:**



అసెంబ్లీ లాబీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిట్ చాట్ నిర్వహించారు. ప్రతి సభ్యుడిని మేము గౌరవిస్తామని రేవంత్ రెడ్డి సూచించారు. కేసీఆర్ ను ఇవాళే కాదు.. ఆసుపత్రిలో కూడా కలిశానని వివరించారు. అసెంబ్లీ నుంచి వెంటనే ఎందుకు వెళ్లారో కేసీఆర్ నే అడగాలని తెలిపారు. కేసీఆర్ ను పలకరించిన సందర్భంపై రేవంత్

## కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగండి

స్పందించారు. తామిద్దరం మాట్లాడుకున్నది మీకు ఎలా చెబుతాం? అని రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా పలకరించానని సీఎం వివరించారు.తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. గత రెండు సంవత్సరాలుగా చాలా వరకు దూరంగా ఉన్న బీఆర్ఎస్ అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సోమవారం శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నీటి సమస్యలపై విభేదాలు నెలకొన్న నేపథ్యంలో, కేసీఆర్ సభకు తిరిగి రావడం రాబోయే శీతాకాల సమావేశాలు వాడీవేడిగా జరగనున్నాయని సూచిస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా ఉన్న బీఆర్ఎస్ అధ్యక్షుడికి, ఆవరణలో ఆయన పార్టీ ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల మొదటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు కె. చంద్రశేఖర్ రావు వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా పలకరించారు. ఆయన తనతో పాటు కొందరు మంత్రులతో కలిసి కేసీఆర్‌కు నమస్కరించి, కరచాలనం చేసి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



## నియోజకవర్గాల మార్పు

- పునర్విభజన ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం

**టి మీడియా, డిసెంబర్ 29, అన్నమయ్య :**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు 20కి పైగా అజెండా అంశాలపై సమావేశంలో చర్చించారు. జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గం తుది నిర?యం తీసుకుంది. రాజంపేటను కడపకు మార్చే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైల్వేకోడూరును తిరుపతికి మార్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. కొత్తగా మదనపల్లె, మార్కాపురం, రంపచోడవరం జిల్లాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో రాష్ట్రంలో 28కి జిల్లాల సంఖ్య పెరగనుంది. ఎల్లుండి తుది గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. గూడూరును తిరుపతి జిల్లా నుంచి నెల్లూరులో కలిపేందుకు, కొత్తగా 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.అన్నమయ్య

మిగతా 3లో..

# కనిగిరికి వచ్చిన గూడ్స్ రైలు

- సంతోషంగా స్వాగతం పలికిన స్థానికులు

**టి మీడియా, డిసెంబర్ 29, ప్రకాశం :**

ప్రకాశం జిల్లా కనిగిరికి రైలు బండి వచ్చింది. రైలు బండిని చూసేందుకు స్థానిక, సమీప గ్రామాల ప్రజలు కనిగిరి రైల్వే స్టేషన్ వద్దకు చేరుకొని రైలు బండికి స్వాగతం పలుకుతూ సెల్ఫీలు తీసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఛత్తీస్?గఢ్ రాష్ట్రంలోని బిలాస్?పూర్ నుంచి రైల్వే సామగ్రితో గూడ్స్ రైలు కనిగిరికి వచ్చినట్లు రైలు లోకో పైలెట్ తెలిపారు. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులకు సంబంధించిన సామగ్రిని గూడ్స్? రైలు తీసుకొని రావడంతో స్థానికులు రైలుకి స్వాగతం పలికారు. ఎప్పటి నుంచో మా ప్రాంతానికి రైలు వస్తుందని వింటున్నాం కాని , కూటమి ప్రభుత్వం వచ్చాకనే మా ప్రాంతానికి రైలు వచ్చిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.



**దశాబ్దాలుగా నత్తనడక**

ప్రకాశం జిల్లాలోని నడికుడి– శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తయ్యాయి. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన రైల్వే లైన్ నిర్మాణ పనులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డబుల్ ఇంజిన్ వేగంతో ఊపందుకున్నాయి. భూ సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో రైల్వే లైన్ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ప్రధానంగా భూసేకరణకు ఉన్న అడ్డంకులన్నింటినీ కూటమి ప్రభుత్వం పరిష్కరించడంతో పనుల పూర్తికి మార్గం సుగమమైంది.

**ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న పనులు**

కనిగిరి, పామూరు మండలాల మధ్య సుమారు 50 కిలోమీటర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా రైల్వే అధికారులు నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్?తో ట్రయల్ రన్ నిర్వహించారు. ఆదివారం కావడంతో రైలును చూసేందుకు స్థానికులు ఎక్కువగా వచ్చారు.

**నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేలైన్ నేపథ్యం**

గుంటూరు జిల్లా నడికుడి జంక్షన్ నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు 308 కిలోమీటర్ల మేర నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్? పదేళ్ల క్రితమే మంజూరైంది. దీనికి సర్వే పనులు పూర్తై కొత్త రైల్వే లైను నిర్మాణానికి రైల్వే శాఖ పచ్చజెండా ఊపిన తరువాత కూడా చాలా కాలంపాటు పనులు ప్రారంభం కాలేదు. ప్రకాశం జిల్లాలో కరవు మండలాలను కలుపుతూ వెళ్లే ఈ రైలు మార్గంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రైల్వే శాఖ పరంగా నిధుల విషయంలో సమస్య రానప్పటికీ భూసేకరణ విషయంలో ఇబ్బంది తలెత్తింది. వాటిని పరిష్కరించడానికి గత ప్రభుత్వం చొరవ చూపలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూ వివాదాలు పరిష్కరించింది. దీంతో రైలు విస్తరణ పనులకి మార్గం సుగమమైంది.నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు 308 కిలోమీటర్లు ఉండగా ఇందులో అత్యధికంగా ప్రకాశం జిల్లాలోని దొనకొండ, దర్శి, పొదిలి, కనిగిరి, పామూరు తదితర మండలాలను కలుపుతూ 102 కిలోమీటర్ల రైల్వేలైన్ ఉంది. ప్రభుత్వం ఎట్టకేలకు రైల్వే లైన్‌కు కావలసిన 1,923 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి రైల్వేశాఖకు అప్పగించింది. నడికుడి–శ్రీకాళహస్తి రైల్వే లైన్?లో భాగంగా ఇప్పటికే పలుచోట్ల రైల్వేస్టేషన్లు పూర్తయ్యాయి. పొదిలి వరకూ రైల్వేలైన్ పూర్తి చేసి ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.

**దక్షిణాది నగరాలకు కీలకం**

రాజధాని అమరావతి ప్రాంతాన్ని రాయలసీమతో పాటు దక్షిణాది నగరాలకు అనుసంధానం చేయడంలో నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే మార్గం కీలకం కానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజల రాకపోకలకు ఈ రైలు మార్గం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. రైల్వే లైన్? విజయవాడ – చెన్నై రైల్వే మార్గానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడనుంది. నడికుడి–శ్రీకాళహస్తి మధ్యన రైల్వే లైనులో అక్కడక్కడా హైదరాబాద్–గుంటూరు, విజయవాడ– బెంగళూరు ప్రధాన లైను కూడా కలుస్తుంది. ప్రస్తుతం ఉన్న హౌరా– చెన్నై, హైదరాబాద్– చెన్నై మార్గాల మధ్య రైళ్ల రాకపోకలు పెరగడంతో ఆ లైన్లపై ఒత్తిడి పెరుగుతోంది. విజయవాడ నుంచి చెన్నై వరకు ఉన్న మార్గమంతా డెల్టా ప్రాంతంలో ఉండటంతో తుపాన్లు, వరదల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నడికుడి–శ్రీకాళహస్తి మార్గం దీనికి సమాంతరంగా మెట్ట ప్రాంతాల గుండా వెళుతుంది.

## డైజియో ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పన

**టీ మీడియా, చిన్నంబావి, డిసెంబర్ 29:**



చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద దగడ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో మౌలిక వసతుల కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది. కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, మినరల్ వాటర్ ప్లాంట్, ఓల్డ్ బిల్డింగ్ పెయింటింగ్, టాయిలెట్స్ రేనోవేషన్, ప్లే గ్రౌండ్ లెవెలింగ్, మొదలగు వసతులు కల్పించడానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ రాజత్ సింగ్, (ఢిల్లీ) ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి రాజబాబు, చిన్నంబావి మండలం ఎంఈఓ పిఆర్ రాజేందర్ రావు, రత్నగిరి ఫౌండేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు, ఉపాధ్యాయులు శివకుమార్, క ృషా?రెడ్డి, పద్మావతమ్మ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులు, శివ శంకర్, ఉమావతి, గ్రామ సర్పంచ్ ఉడతలు భాస్కర్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన సర్పంచ్‌కు సన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 29,చిన్నంబావి:**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నదగడ గ్రామ ప్రజలు జీవనం కోసం వెళ్లి హైద్రాబాద్ లో నివసిస్తున్నట్టువంటిదగడపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కొమ్మ గంగాధర్, సునీత, దంపతులకు సన్మానం బోరబండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు భారీ కేక్ ను కట్ చేశారు. సర్పంచ్ దంపతులకు ప్రజలు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ దంపతులకు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్, రామాభాయి అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతుల ఫోటోల ఫ్రేమ్ లను గిఫ్ట్ గా ఇచ్చారు. సర్పంచ్ గా కొమ్మ గంగాధర్ గెలిచిన తీరును, సర్పంచ్ తన కుటుంబం తో హైద్రాబాద్ కు వచ్చి గ్రామ ప్రజల కుటుంబాల తో ఒక రోజు గడిపినందుకు మేము చాలా సంతోషిస్తున్నాం అనీ అలాగే సర్పంచ్ గ్రామానికి మరింత సేవ చేయాలని కోరుతున్నాం. సర్పంచ్ గా గెలిపించినందుకు కొమ్మ గంగాధర్ దంపతులు కూడా దగడపల్లి ప్రజలకు, ఓటర్లకు, తన వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ, తనకు అండగా నిలబడిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

# సర్పంచి, ఉప సర్పంచిలకు చెక్ పవర్

- ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం తప్పనిసరి
- పొరపాటు చేస్తే ఒక్కోసారి ఇద్దరి పదవులకు ఎసరు

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ పంచాయతీ పాలకవర్గంలో సర్పంచి, ఉప సర్పంచికి సంయుక్తంగా చెక్ పవర్ ఉంటుంది. పంచాయతీ అవసరాలు, అభివ ృద్ధికి ఖర్చు చేసే ప్రతి రూపాయికి ఇద్దరి ఆమోదం కచ్చితంగా ఉండాలి. ఐతే ఇద్దరి సంతకాల చుట్టూ జరిగే రాజకీయాలు, పొరపాట్లు ఒక్కోసారి వారిద్దరి పదవులకే ఎసరుపెడతాయి.గదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం : చెక్ పవర్ అనేది ప్రజాధనాన్ని రక్షించేందుకు ఇచ్చిన నమ్మకం. ప్రతి పైసా ఖర్చుకు గ్రామ సభ తీర్మానం కచ్చితంగా ఉండాలి. నగదు రూపంలో కాకుండా ఆన్‌లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల వినియోగం వివరాలను ఎప్పుటికప్పుడు పంచాయతీ దస్త్రాల్లో నమోదు చేయాలి. ఇలా చేయటం వల్ల సర్పంచి, ఉప సర్పంచులు తమ పదవి కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని రాజకీయ నిపుణులు అంటున్నారు.

**ఇలా చేస్తే పదవులు ఊస్ట్**

పంచాయతీ నిధులను వ్యక్తి గత అవసరాలకు వాడినా, పనులు చేయకుండా బిల్లులు విత్ డ్రా చేసినా, అంచనాలకు మించి ఖర్చు చూపినా నేరం కింద పరిగణిస్తారు. విచారణలో నిధులు దుర్వినియోగమైనట్లు రుజువు ఐతే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచి, ఉప సర్పంచిలను పదవుల నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది.సర్పంచి, ఉప సర్పంచి సంతకాలను పరస్పరం ఫోర్జరీ చేసినా, అధికారులను మధ్య పెట్టి నిధులు తీసుకున్నా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయి. కేవలం పదవి పోవడమే కాకుండా జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంది.

గ్రామ సభ తీర్మానాలను అతిక్రమించి నిధులు వినియోగం చెక్కులపై సంతకాలు చేయడాన్ని అధికార దుర్వినియోగం కిందకే వస్తోంది.సర్పంచి, ఉప సర్పంచిపై ఫిర్యాదులు అందినప్పుడు జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారు. సరైన వివరణ ఇవ్వకపోయినా, లెక్కల్లో తేడాలు ఉన్నా, వారి చెక్ పవర్ రద్దు చేయటం లేదా పదవుల నుంచి తొలగించే అధికారం కలెక్టర్‌కు ఉంటుంది.



ఎన్నో గ్రామాల్లో సర్పంచి, ఉప సర్పంచి మధ్య ఆధిపత్య పోరు నడుస్తుంటుంది. సర్పంచి చేసే పనులకు ఉప సర్పంచి సంతకం పెట్టకపోతే నిధులు నిలిచిపోతాయి. కొన్ని సార్లు సర్పంచి చేసే పనులు సక్రమంగా ఉన్నా రాజకీయ కారణాలతో ఉప సర్పంచి సంతకం పెట్టకుండా అభివ ృద్ధికి అడ్డుపడ్డారనుకుంటే, అలాంటప్పుడు ఉప సర్పంచి చెక్ పవర్‌ను రద్దు చేయటమే కాకుండా పదవి నుంచి తొలగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది.

**సర్పంచి ప్రధాన విధులు**

మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించిన రోజు నుంచి 5 సంవత్సరాల పాటు సర్పంచి పదవిలో ఉంటారు. గ్రామ పంచాయతీ మీటింగ్?లకు గ్రామ సభలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.రెండు నెలలకు ఒకసారి పాలకవర్గ సమావేశం నిర్వహించాలి.సంవత్సరంలో జరిగే ఆరు మీటింగ్?ల్లో ప్రత్యేకంగా 2 సమావేశాల్లో వ ృద్ధులు, మహిళలు, అణగారిన వర్గాల అభ్యున్నతిని చర్చించాలి.పంచాయతీ సభ్యుడు అనర్హతకు గురైతే జిల్లా పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలి.పంచాయతీ రికార్డుల తనిఖీ, అధికారుల నుంచి సమాచారం పొందాలి.రైతన్నలకు అప్రమత్తం చేస్తూ ఏఏ భూముల్లో ఏఏ కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయాలనే దానిపై అవగాహన కల్పించాలి.పంచాయతీ కార్యదర్శిపై పాలనాపరమైన నియంత్రణ ఉండాలి.పాలకవర్గాల తీర్మానాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సమకూరే నిధులను గ్రామాల అభివ ృద్ధికి ఉపయోగించాలి.ఆదాయ వనరులు పెంపు ఏర్పాట్లు చేయడం, వాణిజ్య సముదాయాలను నిర్మించి పంచాయతీ ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలి

## ఘాట్ రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదాలు

- మలుపుల్లో జాగ్రత్త

**టి మీడియా, డిసెంబర్ 29, తిరుమల :**



వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు, వ్యక్తిగత వాహనాలు, ద్విచక్ర వాహనాల్లో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉంది. తిరుమలకు వెళ్లేందుకు రెండో ఘాట్, కిందకు దిగేందుకు మొదటి ఘాట్‌రోడ్డులను అందుబాటులో ఉండగా వాహనదారులు మాత్రం ఎక్కడో ఒక చోట ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాల వివరాలిలా! మలుపులపై అవగాహన లేక కొందరు, వేగంగా వచ్చి మరికొందరు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా గమ్యస్థానాలను చేరుకోవాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు. 2023లో ప్రమాదాల బారినపడి 60 మంది వరకు గాయపడగా, ముగ్గురు భక్తులు మ ృతిచెందారు. 2024వ సంవత్సరంలో మొదటి ఘాట్‌లోని మలుపుల వద్ద రెండు ద్విచక్రవాహన ప్రమాదాల్లో ఇద్దరు మ ృతిచెందారు.

**అప్రమత్తత ఎంతైనా అవసరం**

2025వ సంవత్సరంలో మొత్తం 28 ప్రమాద కేసులు నమోదయ్యాయి. గాయపడినవారు 17 మంది ఉండగా, ఐదుగురు భక్తులు మృతిచెందారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపే (డ్రంక్ అండ్ డ్రైవ్?) కేసులు 40, పెట్టీ కేసులు 1090 నమోదైన నేపథ్యంలో అధికారులు సైతం తనిఖీలు పెంచాల్సిన అవసరం ఉంది.

**వీటిని మాత్రం దృష్టిలో ఉంచుకోవాలి**

తిరుమలకు వెళ్లేటటువంటి మొదటి ఘాట్‌రోడ్డు పొడవు 19 కిలోమీటర్లు ఉండగా తిరుమల నుంచి తిరుపతికి దాదాపు 58 మలుపులు ఉన్నాయి. వాహనాలు కిందకు దిగాలంటే కనీసం 40 నిమిషాల వ్యవధిని తప్పనిసరిగా తీసుకోవాలి. రెండో ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు ఉండగా ఆరు మలుపులు ఉన్నాయి. ఈ దారిలో కనీసం 28 నిమిషాల సమయం పాటించాలి.

వేగనియంత్రణకు అలిపిరి, తిరుమలలో టోల్‌గేట్లను టీటీడీ ఏర్పాటు చేసింది. నైపుణ్యం కలిగిన డ్రైవర్లు మాత్రమే ఇటువంటి మార్గంలో సురక్షితంగా వాహనాన్ని నడపగలిగే సామర్థ్యం ఉంటుంది.సుదూర ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో వచ్చే చోదకులకు మలుపులపై అవగాహన ఉండదు. అందుకే కనీస వేగంలో వెళ్లేలా చూసుకోవాలి.నిద్రమత్తులో ఉన్నవారు తగిన విశ్రాంతి తీసుకున్న తర్వాతే తిరుగు ప్రయాణం కావడం, కొండపైకి రావడం వంటివి చేయాలి.ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలి.స్థానికంగా కార్లు, జీపులు నడిపే డ్రైవర్లు విధిగా నిబంధనలను పాటించాలి. వేగంగా వెళ్లి టోల్‌గేట్లకు ముందు ఆపడం వంటివాటిని మానుకోవాలి.గతంలో: తిరుమల పర్వత మార్గాలు ఎంత అందంగా ఉంటాయో, అంతే ప్రమాదకరంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కొండచరియలు జారిపడే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా పలుమార్లు పెద్ద పెద్ద రాళ్లు రహదారిపై పడుతుండటంతో వాహన రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. అదే 'రాక్ బోల్టింగ్', 'రాక్ ఫెన్సింగ్' విధానమని అంటారు.

**రాక్ బోల్టింగ్ అంటే ఏమిటి**


రాక్ బోల్టింగ్ అంటే పర్వత ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడకుండా నిరోధించే ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతిగా భావించవచ్చు. దీనిలో పెద్ద రాళ్లు లేదా కొండగోడలలో ఉక్కు బోల్టులను బిగించి వాటిని కాంక్రీటుతో బలపరుస్తారు. ఆపై వాటి చుట్టూ ఇనుప వలలను వేస్తారు. ఈ పద్ధతి ద్వారా కొండలోని రాళ్లు కదలకుండా పటిష‘ంగా ఉండేందుకు దోహదపడతాయి. తిరుమల ఘాట్ రోడ్లలో ఈ పద్ధతిని ఉపయోగించడం ద్వారా, వర్షాల సమయంలో రాళ్లు జారిపడే ప్రమాదాలు గణనీయంగా తగ్గనున్నాయి.

**మద్రాస్ నిపుణుల సాయంతో**

టీటీడీ అధికారులు ఈ ప్రాజెక్టుకు ఐఐటీ మద్రాస్‌తో పాటు ఇతర సంస్థల నిపుణులను సైతం సంప్రదించారు. వీరు ఘాట్ రోడ్లలోని అతి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అక్కడ తగిన రాక్ బోల్టింగ్ విధానాన్ని సూచించారు. ప్రస్తుతం తిరుమల ఘాట్ రోడ్లలో పలు సున్నిత ప్రాంతాలను గుర్తించారు. ప్రతి ప్రాంతంలో రాళ్ల స్థితి, మట్టిరకం, వర్షపాతం, రహదారి ఎత్తు వంటి అంశాలను పరిశీలించి తగిన బోల్టింగ్ డిజైన్ అమలు చేస్తున్నారు.

## దళిత గిరిజనులకు అధికంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**టీ మీడియా ,డిసెంబర్ 29 ,ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం లో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఐదో వార్డులో దళిత గిరిజనులు అధికంగా ఉన్నారు కాబట్టి ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులు ఐదో వార్డుకు అధికంగా ఇండ్లను కేటాయించాలని ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు డి క ృష?. ఈ కార్యక్రమంలో భాగంగా కాల్వ కింది శారదమ్మ.బైనీ చెన్నమ్మ తిత్తుల బాలక ృష?మ్మ,తిరుపతమ్మ శకుంతలమ్మ, పెంటమ్మ,హరిజన్ నాగమణి,గంధం పద్మ,దండు రేకమ్మ,రాధమ్మ,జి అంజమ్మ,ఎనుముల మహేశ్వరి,చిత్తుల క ృష?మ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

**టి మీడియా, డిసెంబర్ 29, ఢిల్లీ బ్యూరో :**



దేశ రాజధాని ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) ప్రాంతాలను సోమవారం ఉదయం పొగమంచు, తీవ్రమైన వాయు కాలుష్యం కమ్మేశాయి. తక్కువ ద ృశ్యమానత కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఐజీఐ)లో విమాన రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. భద్రతా కారణాల ద ృష్ట్యా పలు విమానాలు రద్దుకాగా, మరికొన్ని ఆలస్యంగా నడిచాయి. మరోవైపు రోడ్డు రవాణా, రైలు సేవలపైన కూడా పొగమంచు ప్రభావం తీవ్రంగా పడింది.

**50 మీటర్లకే పరిమితమైన ద ృశ్యమానత**

ఆదివారం రాత్రి నుంచే ఢిల్లీలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. అనేక ప్రాంతాల్లో ద ృశ్యమానత 50 మీటర్లకే పరిమితమవ్వగా, కొన్ని చోట్ల పూర్తిగా కనిపించని పరిస్థితి నెలకొంది. ఆనంద్ విహార్, ధౌలా కువాన్, అక్షర్ధామ్, ద్వారక, కర్తవ్య పథ్ వంటి ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. వాహనదారులు హెడ్‌లైట్లు, పార్కింగ్ లైట్లు ఆన్ చేసి నెమ్మదిగా ప్రయాణించారు. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఉదయం వేళల్లో రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని, రోడ్లపై అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రజలను హెచ్చరించింది.

**ఐజీఐ విమానాశ్రయంలో విమానాల రద్దు**

తీవ్రంగా తగ్గిన ద ృశ్యమానత వల్ల ఐజీఐ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఢిల్లీ నుంచి హైదరాబాద్, ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, అహ్మదాబాద్, గువాహటి, వారణాసి, జోధ్‌పూర్, గోరఖ్‌పూర్ వంటి ప్రధాన నగరాలకు వెళ్లే విమానాలను పలు ఎయిర్‌లైన్స్ రద్దు చేశాయి. ఎయిర్ ఇండియా నుంచి అత్యధికంగా విమానాలు రద్దుకాగా, ఇండిగో సేవలూ ప్రభావితమయ్యాయి. తక్కువ ద ృశ్యమానతలో టేకాఫ్, ల్యాండింగ్ చేయడం ప్రమాదకరమని ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ నిర?యాలు తీసుకున్నామని, ముందుగానే సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.

**రైళ్లు గంటల కొద్దీ ఆలస్యం**

పొగమంచు ప్రభావం రైలు రాకపోకలపై కూడా తీవ్రంగా కనిపించింది. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు వచ్చే 40కిపైగా రైళ్లు గంటల కొద్దీ ఆలస్యమయ్యాయి. హౌరా న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ 5.5 గంటలకు పైగా ఆలస్యమవగా, భువనేశ్వర్ తేజస్ రాజధాని 4.5 గంటలు ఆలస్యమైంది. రాంచీ– న్యూఢిల్లీ రాజధాని నాలుగు గంటలకు పైగా ఆలస్యమైంది. వందే భారత్, శతాబ్ది, దురంతో వంటి ప్రీమియం రైళ్లు కూడా షెడ్యూల్ కంటే ఆలస్యంగా నడిచాయి. సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడంతో లోకో పైలట్లు రైళ్లను నెమ్మదిగా నడపాల్సి వస్తోందని ఉత్తర రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఇంటి నుంచి బయలుదేరే ముందు రైలు స్థితిని పరిశీలించాలని సూచించారు.

**తీవ్ర స్థాయిలో వాయు కాలుష్యం**

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ) ప్రకారం సోమవారం ఉదయం 9 గంటలకు ఢిల్లీ సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 400కి చేరింది. ఇది సీవియర్ కేటగిరీలోకి వస్తుంది. ఆనంద్ విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్, రోహిణి, పంజాబీ బాగ్, పటపర్గంజ్ వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 430 నుంచి 455 మధ్య నమోదైంది. ఎన్‌సీఆర్‌లోని నోయిడా, గ్రేటర్ నోయిడా, గాజియాబాద్, గురుగ్రామ్‌లో కాలుష్యం తీవ్రంగానే ఉంది.

**కాలుష్యం మరింత పెరిగితే గ్రాప్- 4**

చర్యలు అమలు చేసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే గ్రాప్%--%3 ఆంక్షలు కొనసాగుతున్నాయి. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయగా, కాలుష్య నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై జరిమానాలు విధించారు. మరోవైపు, వైద్యులు ప్రజలకు కీలక సూచనలు చేశారు. చిన్నపిల్లలు, వ ృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్న వారు బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. పొగమంచు–కాలుష్యం కలిసి ప్రమాదకర పరిస్థితిని స ృష్టిస్తున్న నేపథ్యంలో సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

## విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలి

- ఎస్ఐ స్వాతి

**టీ మీడియా ,డిసెంబర్ 29, ఆత్మకూర్:**



వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలో జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ న్యాయవాదులు దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా అమరచింత మండల పరిధి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలు ఆటల పోటీలు అమరచింత ఎస్సై స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వాతి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని క్రీడలు మానసిక ఉల్లాసమని అన్నారు అనంతరం దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని ప్రతిభ కనబరచాలని పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, కొక్కో,రన్నింగ్ రింగ్ బాల్,వాలీబాల్ చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు పాటల పోటీలు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మమ్మ శారదమ్మ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయురాలు మమత జ్యోతి హరిత శ్రావణి,ఆనందలక్ష్మి, రాజేశ్వరి,విమల, షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో గిన్నిస్ రికార్డ్ సాధించిన విద్యార్థులు

**టీ మీడియా, డిసెంబర్ 29 , పెబ్బేరు :**



సోమవారంపెబ్బేరు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి కళా విభావం భారత్ ఆర్జన అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా న ృత్య కార్యక్రమంలో పాల్గొని పెబ్బేరు మూన్ వాక్ అకాడమీలో న ృత్య గురువు ఎం జ్యోతి ఆధ్వర్యంలో చిన్నారులు కంచ శిశిర నయన ప్రణవి సాన్విక అమూల్య సహస బిల్వశ్రీ చతుర్వేదులు 7209 మందిలో న ృత్య ప్రదర్శన చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ను పొందారు ఈ సందర్భంగా గురువు ఎం జ్యోతి మాట్లాడుతూ సంప్రదాయ న ృత్య రూపమైన కూచిపూడిని అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష‘ంపజేయడం తమ లక్ష్యమని చెప్పారు విద్యార్థులు తీసుకున్న శిక్షణకు ఇది తార్కానమనీ ఆమె పేర్కొన్నారు పలువురు ప్రశంసించారు

## వెంకటాపురం గ్రామంలో నర్సరీ పనులు ప్రారంభం

**టీ మీడియా ,డిసెంబర్ 29, ముదిగొండ**



వెంకటాపురం గ్రామంలో 2025–26 నర్సరీ పనులను ఎంపీడీఓ శ్రీధర్ స్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో పచ్చదనం పెంచేందుకు, పర్యావరణ పరిరక్షణకు నర్సరీ ఎంతో దోహదప డుతుందన్నారు. మొక్కల పెంపకం ద్వారా గ్రామ రూపురేఖలు మారుతా యని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. మొట్టమొదటిగా మండ లంలో నర్సరీని ఇక్కడినుంచే ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల బాలచందర్, పంచాయతీ కార్యదర్శి జి.స్రవంతి, వార్డు మెంబర్లు షేక్ ఖాసీం సాహెబ్, గంట మయూరి, బంక భవాని, ఏపీఓ రంగనాయకమ్మ, ఈసీ వెంకట్, టీఏ నగేస్, ఎఫ్ఏ నిర్మల, వనసేవకురాలు రోజా, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రయినేజీ పూడికతీత పనులు ప్రారంభం

**టీ మీడియా ,డిసెంబర్ 29, ముదిగొండ**



వెంకటాపురం గ్రామంలో డ్రయినేజీ పూడికతీత పనులు సోమవారం సర్పంచ్ కందుల బాలచందర్, ఉపసర్పంచ్ రాయల శ్రీనివాసరావు ప్రారంభించారు. గత రెండు ఏండ్ల నుంచి గ్రామంలో ఎన్నికలు లేక డ్రయినేజీలు అస్థవ్యస్తంగా మారి దురవాసనతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలో సర్పంచ్‌లు గెలిచి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిగా గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. వీటితో పాటు గ్రామ వీధులను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యమంలో పంచాయతీ కార్యదర్శి జి.స్రవంతి, వార్డు సభ్యులు షేక్ ఖాసీం సాహెబ్, గంట మయూరి, బంక భవాని, బాస వెంకటేశ్వర్లు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి పనులు రయ్ రయ్

- 60 మీటర్ల వెడల్పుతో ట్రాఫిక్ ఫ్రీ ట్రంక్ రోడ్లు

**టి మీడియా, డిసెంబర్ 29, అమరావతి :**

ప్రజా రాజధాని అమరావతిలో ప్రధాన రహదారుల (ట్రంక్ రోడ్ల) నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. వచ్చే వందేళ్ల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు రాకుండా విశాలంగా, అధునాతన సదుపాయాలతో వీటిని నిర్మిస్తున్నారు. హైస్పీడ్ కనెక్టవిటీతో పాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా 50, 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులు నిర్మిస్తున్నారు. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను ఎన్‌హెచ్ 16కు అనుసంధానం చేయనున్నారు. అమరావతికి రవాణా సౌకర్యం కోసం సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మిస్తున్నారు. 9 వరుసలతో (ఈ-3) దీని నిర్మాణం జరుగుతోంది.



**వేగంగా ఈ-5 రోడ్డు నిర్మాణపనులు**

ఈ రహదారుల్లో భూగర్భ విధానంలో వరద నీటి నిర్వహణ, తాగు నీరు, డ్రైనేజీలు, విద్యుత్తు, ఇంటర్‌నెట్ వంటి సదుపాయాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్-7 రహదారిపై వంతెన నిర్మాణం, అనంతవరం సమీపంలో ఈ-5 రోడ్డు నిర్మాణపనులు వేగంగా పుంజుకున్నాయి. 2026 ఫిబ్రవరి చివరి నాటికి ఈ-3 రోడ్డును ప్రకాశం బ్యారేజ్ సమీపంలో మంగళగిరి రోడ్డుకు అనుసంధానం చేసే పనులు పూర్తి చేసే లక్ష్యంతో ఏడీసీఎల్ ముందుకుసాగుతోంది. ఇందుకోసం తాడేపల్లి వద్ద స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఏడాదిలో ప్రధాన రహదారులన్నీ ఒక రూపు సంతరించుకుంటాయని, ప్రస్తుతం ట్రంక్ రోడ్ల నిర్మాణాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయని ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) సీఈ నరసింహమూర్తి తెలిపారు.

**చెన్నై- కోల్‌కతా రహదారితో అనుసంధానం**

మరోవైపు రాజధాని అమరావతిని యర్రబాలెం నుంచి చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారితో (ఎన్‌హెచ్-16) అనుసంధానించే ఇ-13 రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాజధాని మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా నెక్కల్లు నుంచి యర్రబాలెం వరకు ప్రతిపాదించిన ఇ-13 రహదారిని ఇప్పుడు ఎన్‌హెచ్-16 వరకు పొడిగిస్తున్నారు. ఇది విజయవాడ- మంగళగిరి మధ్య డీజీపీ కార్యాలయం సమీపంలో ఎన్‌హెచ్-16తో కలుస్తుంది. యర్రబాలెం నుంచి ఎన్‌హెచ్-16 వరకు సుమారు 3.54 కి.మీ. ఈ రహదారి మార్గంలో కొండలు ఉన్నాయి. సుమారు కిలోమీటరు పొడవున కొండలపై ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం కొంత దూరం ఎలివేటెడ్ కారిడార్, ఆ తర్వాత కొంత దూరం కొండపై రహదారి, మళ్లీ కొంత దూరం ఎలివేటెడ్ కారిడార్, మళ్లీ కొంత దూరం కొండపైన, ఆ తర్వాత ఫ్లైఓవర్, చివర్లో ట్రంపెట్ ఇలా సాగుతుంది. రహదారి నిర్మాణానికి మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని కొండను చదును చేయడం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**రాజధానిలోని నెక్కల్లు నుంచి ఎన్‌హెచ్-16 వరకు 11 కి.మీ.**

రాజధాని మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఇ-13 రహదారిని నెక్కల్లు నుంచి యర్రబాలెం వరకు 7.5 కి.మీ. దూరం నిర్మిస్తున్నారు. ఇది ఆరు వరుసల రహదారి. 2024లో రాజధాని పనుల్ని పునఃప్రారంభించాక అమరావతిని బయటి ప్రాంతాలతో అనుసంధానించేందుకు కొన్ని రహదారుల్ని పొడిగించాలని ప్రభుత్వం నిర?యించింది. దానిలో భాగంగా ఇ-13 రహదారిని యర్రబాలెం నుంచి ఎన్‌హెచ్-16 వరకు పొడిగిస్తున్నారు. ఈ దూరం సుమారు 3.54 కి.మీ. దీన్ని కూడా ఆరు వరుసలుగా నిర్మిస్తున్నారు. మధ్యలో కొంత అటవీ భూమి ఉండటంతో రోడ్డు నిర్మాణానికి కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అనుమతులు తీసుకున్నారు. రూ.384 కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.

# పెండింగ్ బకాయిలు వెంటనే ఇవ్వండి

- మాజీ మంత్రి హరీశ్‌రావు

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ :**



బీఆర్‌ఎస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇయ్యాల్సిన పీఆర్‌సీ గానీ, డీలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కుసంబంధించిన ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టలేదని హరీష్ అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంమాత్రం ఉద్యోగులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఒక్క హామిని కూడా నెరవేర్చలేదని హరీష్ అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు రిటైర్మెంట్ బినిఫిట్స్ అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య బాగాలేక ఎంతో మంది చనిపోయారని మాజీ మంత్రి గుర్తు చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించమని కోర్టుకు వెళ్లినా ఈ సర్కరారు వారిపట్ల కనికరం చూపించలేదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి రథ చక్రాల్లాంటివారు, వారు సంతోషంగా ఉంటేనే ప్రభుత్వం నుంచి ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, అభివ ృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగే అవకాశముంటుందని హరీష్ అన్నారు. కానీ.. ఇవాళ ఈ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వాళ్లకు రావలిసిన బెనిఫిట్స్ రాక నానా ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఉద్యోగుకలకు పీఆర్‌సీ ఇవ్వలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ఒకసారి 39, మరోసారి 43 శాతం పీఆర్‌సీ ఇచ్చిన విషయాన్ని హరీష్‌రావు అసెంబ్లీ వేదికగా గుర్తుచేశారు. అదేవిధంగా ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్)ను కూడా అమలు చేయాలని, ఉద్యోగులకు జీపీఎఫ్ తదితర బకాయిలన్నీ కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన అన్నారు. అంతేకాక, ఇవాళ రిటైరయిన ఉద్యోగులు తమకు రావలిసిన బెనిఫిట్స్ అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డబ్బులు లేక సరైన వైద్యం అందక దాదాపు 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు.

బీఆర్‌ఎస్ హయాంలో సుమారు 15వేల మంది ఉద్యోగులు రిటైరైతే వారందరికీ అందాల్సిన బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా పెండింగ్ పెట్టకుండా ఇచ్చామని హరీష్ తెలిపారు. అదేవిధంగా సీపీఎస్ పెన్సన్ స్కీమ్‌ను ఓపీఎస్‌గా మారుస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా హామి ఇచ్చిందని, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని, ఎప్పటిలోగా ఓల్డ్‌పెన్షన్ స్కీమును అమలు చేస్తారో చెప్పాలని హరీష్ అడిగారు. గత రెండేళ్లుగా సీపీఎస్ కింద రాష్ట్రప్రభుత్వం కట్టాల్సిన కాంట్రీబ్యూషన్ డబ్బులు కూడా కట్టకుండా వాటిని దారి మళ్లిస్తున్నారని, సీపీఎస్ కట్టకుండా, ఓపీఎస్ అమలు చేయకపోవడంతో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దయచేసి సీపీఎస్ కాంట్రిబ్యూషన్ కట్టమని, ఓపీఎస్‌ను త్వరగా అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీష్ అన్నారు.

# బీజేపీ విద్వేషం వల్లే విద్యార్థి బలి

**(మొదటిపేజీ తరువాయి..)**

జరుగుతుంటే చూస్తూ ఊరుకునే 'డెడ్ సోసైటీ'లా మనం మారకూడదు. మన దేశం ఎటువైపు వెళ్తోందో మనం ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పోకడలను మనం కచ్చితంగా ఎదుర్కోవాలి" అని ఆయన హెచ్చరించారు.

**ఈశాన్య ప్రజలకు భరోసా :** ఈ కష్ట సమయంలో చక్మా కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని రాహుల్ తెలిపారు. "నా ఆలోచనలు చక్మా కుటుంబంతో, త్రిపుర ప్రజలతో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల ప్రజలారా, మీరు మా తోటి భారతీయ సోదరసోదరీమణులు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. మీకు అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు.

**నేపాల్‌కు పారిపోయిన నిందితుడు :** మరోవైపు ఈ కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఇప్పటివరకు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మైనర్లు కావడంతో వారిని జువైనల్ హోమ్‌కు (బాల నేరస్థుల గ ృహం) తరలించారు. పరారీలో ఉన్న మరో ప్రధాన నిందితుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.25,000 రివార్డు ప్రకటించారు. నిందితుడు నేపాల్ పారిపోయాడన్న అనుమానంతో, అక్కడికి ఒక ప్రత్యేక పోలీసు బ ృందాన్ని పంపించినట్లు ఉత్తరాఖండ్ సీఎం కార్యాలయం తెలిపింది. మొదట హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు, బాధితుడి మరణంతో దాన్ని హత్య కేసుగా మార్చారు. డేహ్రాదూన్ ఎస్పీ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, చిన్న గొడవ కత్తి దాడికి దారితీసిందని, నిందితులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## ఉన్నావ్ అత్యాచార కేసు

- హైకోర్టు ఉత్తర్వులపై స్టే

**టి మీడియా, డిసెంబర్ 29, ఢిల్లీ బ్యూరో :**

2017 ఉన్నావ్ అత్యాచార కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ కేసులో దోషిగా తేలిన మాజీ బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్‌కు విధించిన జీవిత ఖైదు శిక్షను నిలిపివేస్తూ దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. సీబీఐ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలంటూ సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. సెంగర్‌ను కస్టడీలోనే ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉన్నావ్ అత్యాచార కేసులో తనను దోషిగా నిర్ధరించిన 2019 ట్రయల్ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సెంగర్ ఇంతకుముందు దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అప్పీల్ పెండింగులో ఉండటంతో దీనిపై తీర్పు వెలువడేంత వరకూ సెంగర్ శిక్షను సస్పెండ్ చేస్తున్నట్లు జస్టిస్ సుబ్రమణ్యం ప్రసాద్, జస్టిస్ హరీష్ వైద్యనాథన్ శంకర్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్ కోసం 15 లక్షల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలంది. నిందితుడు బాధితురాలి ఇంటి పరిధిలోకి వెళ్లకూడదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరింపులకు పాల్పడవద్దని ఆదేశించింది. దీనిపై సీబీఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా, విచారణ తర్వాత దిల్లీ హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. కౌంటర్ దాఖలుకు సెంగర్‌కు గడువు ఇచ్చింది. మరోవైపు, అత్యాచార కేసులో బాధితురాలికి న్యాయం జరగాలంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సుప్రీంకోర్టు ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా నాయకత్వం వహించారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా హక్కుల కార్యకర్త యోగిత భయానా మీడియాతో మాట్లాడుతూ బాధితురాలికి సుప్రీంకోర్టుపై పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. "బాధితురాలి ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగానే ఉంది. ఆమె స్వయంగా కోర్టులో హాజరై తన పోరాటాన్ని తానే సాగించాలని నిర?యించుకుంది. సుప్రీంకోర్టు తప్పకుండా ఈ యువతికి న్యాయం చేస్తుందని నాకు నమ్మకం ఉంది" అని యోగిత భయానా తెలిపారు. అంతకుముందు బాధితురాలు సంచలన వ్యాఖ్యలు చేశారు. కుల్దీప్ సెంగార్ తనకు వ్యతిరేకంగా పనిచేసేలా అధికారులను లంచాలతో మోసగించాడని ఆరోపించారు. "సెంగార్ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి, సీబీఐ దర్యాప్తు అధికారికి లంచం ఇచ్చాడు. అతడికి బెయిల్ వచ్చిన తర్వాత నా కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. నా భర్త ఉద్యోగం పోయింది. నా పిల్లలు, సాక్షులు ప్రాణహానీ ముప్పులో ఉన్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను సీబీఐ ముందు పేర్లు వెల్లడించిన వ్యక్తులకు రక్షణ కల్పించాలని కూడా బాధితురాలు కోరారు. "నాకు ఎలాంటి భయం లేకుండా నా పోరాటాన్ని కొనసాగించేలా సీఎం యోగి ఆదిత్యనాథ్ నాకు భద్రత కల్పించాలి" అని ఆమె పేర్కొన్నారు.

**సుప్రీంకోర్టుపై నాకు పూర్తి నమ్మకం ఉంది :** "దేశ పౌరురాలిగా ప్రశ్నించే హక్కు నాకు, ప్రజలకు ఉంది. దోషి కుల్దీప్ సెంగర్ బెయిల్ ఉత్తర్వు నా కుటుంబ భద్రత, జీవనోపాధిని ప్రమాదంలో పడేసింది. ఈ ఉత్తర్వు నాకు, నాలాంటి చాలా మంది మహిళలను బోనులో బంధించింది. ఈ బెయిల్ ఉత్తర్వు నా కుటుంబానికి ముప్పు కలిగిస్తుంది. నా భర్త కూడా తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. మేమేం చేయాలి? దిల్లీ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తాం. దేశ అత్యున్నత న్యాయస్థానంపై నాకు సంపూర? నమ్మకం ఉంది. సుప్రీంకోర్టు నాకు ఇంతకు ముందు న్యాయం చేసింది. మళ్లీ న్యాయం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని ఉన్నావ్ అత్యాచార బాధితురాలు అన్నారు. "భయం నన్ను సైలెంట్?గా ఉంచలేదు. మేము మౌనంగా, భయంతో ఉంటామని వారు భావించారు. దుర్గా అవతారంలో వారు ఒక మహిళను చూడలేదు. మేము భయపడం. ఇది దేశంలోని మహిళల హక్కులు, న్యాయం కోసం జరిగే ఒక పెద్ద పోరాటం. మేము జైలు పాలైనా ఫర్వాలేదు. కానీ పోరాడుతూనే ఉంటాం" అని ఉన్నావ్ అత్యాచార బాధితురాలు పేర్కొన్నారు.

# నియోజకవర్గాల మార్పు

**(మొదటిపేజీ తరువాయి..)**

జిల్లాను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ఈ జిల్లాలో మిగిలిన రాజంపేట, రాయచోటి, రైల్వేకోడూరు నియోజకవర్గాలను మూడు జిల్లాల్లో కలపాలని నిర?యించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు స్పష్టత ఇచ్చింది. వైఎస్‌ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు చెరుకూరి శ్రీధర్, నిశాంత్ కుమార్‌లను అమరావతికి ఆదివారం పిలిపించారు. తుది ఉత్తర్వులు ఇవ్వడానికి వీలుగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు ఇద్దరు కలెక్టర్లు అమరావతిలోనే మకాం వేశారు.

**మంత్రి కంటతడి :** ఈ రోజు మంత్రివర్గ సమావేశంలో జిల్లాల పునర్విభజన అంశంపై చర్చలు జరిగాయి. ఈ సమావేశం జరుగుతున్న సమయంలో రాయచోటి ఎమ్మెల్యే, మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి అన్నమయ్య జిల్లాను విభజించి మిగతా జిల్లాలలో కలపడంపై మనస్థాపం చెందారు. సమావేశంలోనే కంటతడి పెట్టుకున్నారు. ఆ సమయంలో సీఎం చంద్రబాబు మంత్రిని ఓదార్చారు. జిల్లా కేంద్రం మార్చుకుంటే తలెత్తే సాంకేతిక ఇబ్బందులు వివరించారు. రాయచోటి అభివ ృద్ధిని తాను చూసుకుంటానని రాంప్రసాద్? రెడ్డికి చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రి కంటతడితోనే బయటకు వచ్చారు. రాంప్రసాద్? రెడ్డిని మరో మంత్రి బీసీ జనార్ధన్? రెడ్డి ఓదార్చి తన కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లారు. మదనపల్లె జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ అమలు దిశగా ఒకట్రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ముందుగా నిర?యించిన మేరకు మదనపల్లె జిల్లాలో పుంగనూరు, తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె నియోజవర్గం చేర్చాలని నిర?యించింది. అన్నమయ్య జిల్లాలో మూడు నియోజకవర్గాలు మాత్రమే మిగిలిపోయాయి. మూడు నియోజకవర్గాలతో జిల్లా నిర్వహణపై ప్రభుత్వం పునరాలోచనలో పడింది. నిర్వహణ భారం, రాజంపేట కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాలు, మరో వైపు రాయచోటిలోనే కొనసాగించాలనే డిమాండ్ల నేపథ్యంలో మధ్యమార్గంగా కీలక నిర?యం తీసుకుంది. ఈ మేరకు తిరుపతి జిల్లా నుంచి గూడూరును నెల్లూరులో కలుపుతున్న నేపథ్యంలో రైల్వేకోడూరును తిరుపతి జిల్లాకు, ప్రతిపాదిత మదనపల్లె జిల్లాలోకి రాయచోటి, కడపలోకి రాజంపేట నియోజకవర్గాన్ని కలపాలనే నిర?యానికి వచ్చినట్లు తెలుస్తోంది. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల విలీనాన్ని ఆయా నియోజకవర్గాల ప్రజల్లో సంతోష వాతావరణం కనిపిస్తోంది. పెనగలూరు, చిట్వేలి మండలాలకు తిరుపతి కాస్త దూరంగా ఉండనుంది. రాయచోటి నియోజకవర్గ ప్రజలు మాత్రం తీవ్ర అసంత ృప్తితో ఉన్నట్లు కనిపిస్తోంది. జిల్లా కేంద్రం మదనపల్లె అయినప్పటికీ అన్నమయ్య పేరుతోనే కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నమయ్య పేరును రద్దు చేశారనే అపఖ్యాతి లేకుండా ఆ పేరునే కొనసాగించాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికార యంత్రాంగానికి సంకేతాలిచ్చారు.

# 3 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

- 52 దేశాలకు చెందిన ప్రతినిధులు

**టి మీడియా, డిసెంబర్ 29, గుంటూరు :**

మాతృభాషకు పెద్దపీట వేయడం ప్రభుత్వం, ప్రజల బాధ్యత. దీని ద ృష్టిలో పెట్టుకుని తెలుగువారి ఆత్మీయ పండుగకు గుంటూరు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జనవరి 3, 4, 5 తేదీల్లో మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి పక్కనే ఉన్న సాయి బొమ్మిడాలనగర్‌లోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరం ఇందుకు వేదికవుతోంది.

**అనురాగ సంగమం'గా నామకరణం**

ఈ సభలకు తెలుగువారి 'అనురాగ సంగమం'గా నామకరణం చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ మహాసభల ముఖ్య సమన్వయకర్తగా పి. రామచంద్రరాజు వేదికల నిర్మాణం, రోడ్ల ఏర్పాటు వంటి తదితర పనులను పర్యవేక్షిస్తున్నారు.

**10 ఎకరాల్లో 5 వేదికలు**

మొత్తం 20 ఎకరాల విస్తీర?ంలో ఈ సభలు జరగనున్నాయి. అయితే ప్రధానంగా 10 ఎకరాల్లో పార్కింగ్, మరో 10 ఎకరాల్లో వేదికలు ఏర్పాటవుతున్నాయి. దాదాపు 5,000 మంది కూర్చునేలా నందమూరి తారకరామారావు ప్రధాన వేదికను నిర్మిస్తున్నారు. కవి సమ్మేళనాలకు జాషువా, కరుణశ్రీ వేదిక, అవధానాల ప్రదర్శనల కోసం కొప్పరపు కవుల వేదిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తూము నరసింహదాసు వేదిక, పాడనా తెలుగు పాట కోసం ఘంటసాల, ఎస్.పి.బాలు వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 52 దేశాలతో పాటు మన దేశంలోని వివిధ తెలుగు సంఘాలకు ఆహ్వానాలు పంపారు.

**రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం**

ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు పేరుతో 'రామోజీరావు ప్రదర్శనల ప్రాంగణం' ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో పుస్తకాలు, హస్తకళలు, ప్రాచీన తెలుగు వైభవానికి సంబంధించిన అంశాలు ఉంచుతారు. ప్రధానవేదిక ప్రాంగణం ముందు భాగంలో రామోజీరావు విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**వేదిక ద్వారాలకు కళాకారుల పేర్లు**

అందుబాటులో ఉన్న మొత్తం ఐదు సభా వేదికల ద్వారాలకు సినారె, దాశరథి, దాసరి నారాయణరావు తదితర తెలుగు కవులు, కళాకారులు, సినీ దిగ్గజాల పేర్లను పెడుతున్నారు. భోజన శాలలకు డొక్కా సీతమ్మ, పింగళి వెంకయ్య, డాక్టర్ పి.వి.జె.రాజు వంటి ఎందరో మహనీయుల పేరిట ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు.

**మారిషస్ అధ్యక్షుడి రాక**

జనవరి 4వ తేదీన మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఈ కార్యక్రమానికి హాజరై మంచి సందేశం ఇస్తారని గజల్ శ్రీనివాస్ తెలిపారు. మారిషస్‌లో ఎక్కువమంది తెలుగువారు ఉండడంతో ఆహ్వానించామని గజల్ శ్రీనివాస్ చెప్పారు. అంతేకాకుండా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పూర్వపు సీజేఐ జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు న్యాయమూర్తులు, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి నలుగురు గవర్నర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాష్ట్రాల ఎంపీలు సైతం హాజరవుతారని గజల్ వివరించారు.

**ప్రతిభావంతులకు విశిష్ట పురస్కారాలు**

తెలుగుభాష అభ్యున్నతి, పరిరక్షణకు విశేష క ృషి చేసిన సంస్థలు, ప్రతిభావంతులకు 80 పూర?కుంభ పురస్కారాలు, 40 విశిష్ట పురస్కారాలతో పాటు జీవన సాఫల్య పురస్కారాలనూ ప్రదానం చేయనున్నారు. వెయ్యిమంది కవులతో అమరావతికి సహస్ర కవితా నీరాజనం సమర్పించనున్నారు. దీనికితోడు పండితులతో సైతం అవధానం సాగనుండటం విశేషం.

**మొత్తం 25,000 మందితో కార్యక్రమాలు**

వీవీఐపీల కోసం ప్రత్యేకంగా సభావేదికల వద్ద మూడు క్యాప్సూల్ హోమ్స్?ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో ఇంటిని తలపించేలా షవర్లు, బెడ్‌రూమ్, బాల్కనీ వంటి వసతులన్నీ ఉన్నాయి. అతిథుల కోసం గుంటూరు పరిసరాల్లో 3,000 గదులను నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేశారు. మొత్తం మూడు రోజుల పాటు దాదాపు 25,000 మంది యువతీ యువకులతో తెలుగు భాషపై వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు

# 2 నుంచి 7వరకు తెలంగాణ అసెంబ్లీ

- స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం
- 1 వరకు విరామం

**టి మీడియా, డిసెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో :**



శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్ అధ్యక్షతన బీఏసీ(బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం జరిగింది. అసెంబ్లీ సమావేశాలపై బీఏసీ భేటీలో నిర?యం తీసుకున్నారు. ఈ మేరకు జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించాలని నిర?యించారు. స్పీకర్? ఛాంబర్?లో జరిగిన బీఏసీ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్?బాబు, పొన్నం ప్రభాకర్?లు హాజరయ్యారు. మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అసెంబ్లీ పనిదినాలు ఎజెండాను ఈ సమావేశంలో ఖరారు చేశారు.

**15 రోజులు సమావేశాలు జరపాలని పట్టుపట్టాం**

బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్?రావు మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు జరపాలని పట్టుపట్టామని వివరించారు. వారం రోజులు జరిపి మళ్లీ బీఏసీ పెడతామన్న స్పీకర్ చెప్పారన్న హరీశ్?రావు అసెంబ్లీలో పీపీటీ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరామన్నారు. ఆలోచించి నిర?యం తీసుకుంటారని స్పీకర్? గడ్డం ప్రసాద్? కుమార్ అన్నారని ఆయన వివరించారు. గతంలో కాంగ్రెస్?కు అవకాశం ఇవ్వనందుకు బహిష్కరించామని భట్టి విక్రమార్క అన్నారని హరీశ్? గుర్తుచేశారు. ఇప్పుడు మీరు(కాంగ్రెస్ ప్రభుత్వం) ఇవ్వకపోతే మేము బాయ్?కాట్? చేయాలా అని అడిగామన్నారు. ?

**32 అంశాలపై చర్చించాలని కోరాం**

బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్? రెడ్డి మాట్లాడుతూ శాసనసభ సమావేశాలు కనీసం 20 రోజులైనా నిర్వహించాలని కోరామన్నారు. 32 అంశాలపై చర్చించాలని కోరినట్లుగా వివరించారు. జనవరి 2 నుంచి 7 వరకు సమావేశాలు నిర్వహించాలని నిర?యం తీసుకున్నారని వివరించారు. జనవరి 7న మళ్లీ బీఏసీ సమావేశం ఉంటుందని తెలిపారు. 2 రోజులు సమావేశాలు పెట్టి చేతులు దులుపుకోవటం సరికాదని వివరించారు.

**అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం**

తొలి రోజు శాసనసభ సమావేశాల సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యేలు రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డిలకు సంతాప తీర్మానాలను శాసనసభ స్పీకర్ సభలో ప్రవేశపెట్టారు. అనంతరం సభ్యులందరూ సంతాపాన్ని తెలిపారు. ఈ సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ వద్దకు సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లి బాగున్నారా? అని పలకరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్? రెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, కోమటిరెడ్డి ఆయనను పలకరించి గౌరవ సూచకంగా అభివాదం చేశారు. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ సభ నుంచి నందినగర్?లోని ఇంటికి

**మంత్రులంతా హాజరవ్వాల్సిందే**


సభకు మంత్రులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్‌ఎస్? ఉనికిని కాపాడుకునే పనిలో ఉందని అన్నారు. ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు అమాత్యులు సిద్ధంగా ఉండాలన్నారు. సభలో పాయింట్ అఫ్ ఆర్డర్ ముఖ్యమన్న ఆయన ప్రతిపక్షం అడిగే ప్రతి అంశానికి సమాధానం ఇవ్వాలన్నారు.

# టాటా-ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం

- వృద్ధుడు సజీవ దహనం

**టి మీడియా, డిసెంబర్ 29, విశాఖ :**

విశాఖ జిల్లా దువ్వాడ మీదుగా ఎర్నాకుళం వెళ్లే టాటా-ఎర్నాకుళం(18189) ఎక్స్‌ప్రెస్ ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 1.30 గంటల సమయంలో అగ్నిప్రమాదానికి గురైంది. రైలులోని ప్యాంట్రీ కారును ఆనుకుని ఉన్న బీ1, ఎం2 ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి.



**బ్రేకులు పట్టేయడంతో మంటలు**

ఈ విషయాన్ని ఎలమంచిలి సమీపంలోని పాయింట్ వద్ద లోకో పైలట్లు గుర్తించి స్టేషన్‌లో రైలును నిలుపుదల చేశారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపే రెండు బోగీలకు మంటలు పూర్తిగా వ్యాపించి దగ్ధమయ్యాయి. ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు బోగీల్లో నుంచి దిగి స్టేషన్‌లోకి పరుగులు పెట్టారు. దట్టమైన పొగ వ్యాపించడంతో అసలు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ రైలు అనకాపల్లికి నాలుగు గంటలు ఆలస్యంగా చేరుకుంది. అక్కడి నుంచి బయలుదేరిన అనంతరం నర్సింగబల్లి వద్ద బీ1 ఏసీ బోగీ బ్రేకులు పట్టేయడంతో అగ్నికీలలు వ్యాపించినట్లు సమాచారం. అనకాపల్లి, ఎలమంచిలి, నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పడానికి శ్రమించారు. రెండు బోగీల్లోని ప్రయాణికుల సామగ్రి మొత్తం కాలిపోయింది. అనంతరం ప్రమాదంపై రైల్వే ఉన్నతాధికారులు స్టేషన్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అంబులెన్స్‌లను ప్రమాద స్థలానికి రప్పించారు. చలిలో సుమారు 2,000 వేల మంది ప్రయాణికులు స్టేషన్‌లో పడిగాపులు పడ్డారు. ఈ నేపథ్యంలో విశాఖ-విజయవాడ మార్గంలో రైళ్లన్నీ నిలుపుదల చేశారు. 3.30 గంటలు దాటిన తర్వాత రైల్వే అధికారులు కాలిపోయిన రెండు బోగీలను తొలగించి, ఆయా బోగీల్లోని ప్రయాణికులను మిగతా బోగీల్లో సర్దుబాటు చేసి రైలును పంపించారు.

**ఇబ్బందులను ఎదుర్కొన్న రైతులు**

రెండో నెంబరు ప్లాట్?ఫాం సిద్ధం చేసిన టాటా నగర్ ఎర్నాకులం 18189 నంబరు గల రైలుకు మూడు ఏసీ బోగిలను ఏర్పాటు చేసి ప్రయాణికులకు వారి రిజర్వేషన్ల ప్రకారం సీట్లను కేటాయించి గమ్యస్థానాలకు చేర్చేందుకు తరలించారు. అనంతరం 10:55 నిమిషాలకు రైలు సామర్లకోట నుంచి బయలుదేరి వెళ్లింది. సుమారు 12 గంటలు రైలు ఆలస్యంగా నడవటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే ఘటనకు చెందిన లగేజీలు, బ్యాగులు ,సెల్ ఫోన్లు పోయాయని ప్రమాదం జరిగిన బోగీలలోని ప్రయాణికులు వాపోయారు.

**ప్రమాదంలో ఒకరి మృతి**

బోగీల్లో మంటలు అదుపులోకి వచ్చాయి. అయితే %దీ%1 బోగీలో ఒకరు సజీవ దహనమైనట్లు అధికారులు తెలిపారు. మ ృతుడిని విజయవాడకు చెందిన చంద్రశేఖర్ సుందర్(70)గా గుర్తించారు. మరోవైపు రెండు బోగీల్లోని ప్రయాణికులను సామర్లకోట స్టేషన్‌కు 3 ఆర్టీసీ బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. సామర్లకోటలో 2 ఏసీ బోగీలను జత చేసి అక్కడి నుంచి ఎర్నాకుళానికి తరలించనున్నారు.

**ఆ రైళ్లు ఆలస్యం**

రెండు బోగీల్లోని ప్రయాణికులను ఎర్నాకుళం తరలించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రెండు బోగీల ప్రయాణికులను ప్రత్యేక బస్సుల్లో తరలించేందుకు సైతం ఏర్పాట్లను చేశారు. ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్ బీ1 బోగీలో 75 మంది, ఎం2 బోగీలో 82 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మంటల వ్యాప్తికి ప్రయాణికుల సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లు ఆలస్యం కానున్నాయి. అనకాపల్లి, విశాఖ, తుని రైల్వేస్టేషన్లలో పలు రైళ్లు నిలిచాయి.